APTEL/2015/65279

Postal Reg.No. MPM/L.22/VNEWS/2016-18




# V NEWS
TELUGU DAILY NEWS PAPER

# V న్యూస్

మన ఊరు - మన వార్తలు

తెలుగు దినపత్రిక

e-mail : vnewsmachilipatnam@gmail.com e-mail : vnewsindia@gmail.com




సంపుటి : 3 సంచిక 4మచిలీపట్నం, విజయవాడ, కాకినాడ, గుంటూరు,ఖమ్మంలలో ప్రచురితం31-5-2017 బుధవారం పేజీలు :4 వెల : రూ.3/-

# బాబ్రీ కూల్చివేత కేసులో బిజెపి అగ్రనేతలకు ఊరట

## 12 మంది నిందితులకు సిబిఐ ప్రత్యేక కోర్టు బెయిల్ మంజూరు

లక్నో.: బాబ్రీ మసీదు కూల్చివేత కేసులో బిజెపి అగ్రనేతలకు ఊరట కలిగింది. బాబ్రీ మసీదు కూల్చివేత కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న 12 మంది నిందితులకు సిబిఐ ప్రత్యేక కోర్టు బెయిల్ మంజూరు చేసింది. వీళ్లందరికి రూ.50 వేల సొంత పూచీకత్తుపై బెయిల్ జారీ చేశారు. బిజెపి సీనియర్ నేత ఎల్కే అద్వానీ, మురళీ మనోహర్ జోషి, కేంద్రమంత్రి ఉమా భారతి మంగళవారం కోర్టు ముందు హాజరయ్యారు. గత నెలలో వీళ్లపై ఉన్న కుట్ర కేసును సుప్రీంకోర్టు తిరగదోడిన విషయం తెలిసిందే. రెండేళ్లలో ఈ కేసు విచారణ పూర్తి చేయాలని లక్నో సిబిఐ స్పెషల్ కోర్టుకు సుప్రీం ఆదేశించింది. దీనిపై విచారణలో భాగంగా మంగళవారం కోర్టులో హాజరు కావాలని ఈ ముగ్గురు నేతలకు కోర్టు స్పష్టం చేసింది. ఇందులో మినహాయింపులు కూడా ఏమీ లేవని చెప్పడంతో అద్వానీతో పాటు మిగతా ఇద్దరు నేతలు కూడా ప్రత్యేక కోర్టుకు వచ్చారు. అభియోగాలపై కేసు నమోదు చేసేందుకు నిందితుల నుంచి సంతకాలు తీసుకున్నారు. కాగా బిజెపి నేతలపై కేసులను వెనక్కి తీసుకోవాలంటూ వారి తరఫు న్యాయవాది కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అయితే ఈ పిటిషన్‌ను విచారించిన న్యాయస్థానం తీర్పును రిజర్వ్‌లో పెట్టింది. బాబ్రీ మసీదు కూల్చివేత కేసులో సుప్రీంకోర్టు ఇటీవల కీలక తీర్పు వెలువరించిన విషయం తెలిసిందే.

# రాజ్‌భవన్‌లోని పాఠశాలను ఇంగ్లీష్ మీడియంగా మార్పు : కడియం శ్రీహరి

హైదరాబాద్,: రాజ్‌భవన్‌లోని పాఠశాలను ఇంగ్లీష్ మీడియం పాఠశాలగా మారుస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి అన్నారు. మంగళవారం ఆయన రాజ్‌భవన్‌లో నిర్మిస్తున్న నూతన పాఠశాలను గవర్నర్ నరసింహన్‌తో కలిసి పరిశీలించారు. అనంతరం శ్రీహరి మీడియాతో మాట్లాడుతూ దాదాపు ఐదు కోట్ల రూపాయల వ్యయంతో నూతనంగా పాఠశాలను నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈ విద్యాసంవత్సర నుండి పూర్తి స్థాయిలో ఈ పాఠశాల ఇంగ్లీష్ మీడియంగా మారుతుందని తెలిపారు. ఇక్కడ చదువుతున్న తెలుగు మీడియం విద్యార్థులందరిని పక్కనగల పాఠశాలల్లో సర్దుబాటు చేస్తున్నట్లు తెలిపారు. గవర్నర్ నరసింహన్ ఆదేశాల మేరకు పాఠశాలను పునః ప్రారంభమయ్యే నాటికి డైనింగ్ హాల్, బయోమెట్రిక్ మిషన్లు, ఆర్వో ప్లాంట్లు, కంప్యూటర్ ల్యాబ్స్, సిసి కెమెరాలతో పాటు మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నట్లు చెప్పారు. మోడల్ స్కూల్‌గా దీనిని అభివృద్ధి చేయనున్నట్లు మంత్రి తెలిపారు. ప్రభుత్వం విద్య, వైద్య రంగాలపై ప్రత్యేక దృష్టి పెట్టిందని, వీటి అభివృద్ధికి కృషి చేస్తున్నదని అన్నారు. విద్యారంగాన్ని ప్రక్షాళన చేయనున్నట్లు మంత్రి తెలిపారు.

# త్వరలో మరో కొత్త నోటు రానుంది

*నోట్ల రద్దు అనంతరం.. ఊహించని రీతిలో రూ. 2వేల నోటును విడుదల చేసిన ఆర్ బీఐ.. ఆ తర్వాత రూ. 500 నోట్లను విడుదల చేయటం తెలిసిందే. పెద్ద నోట్ల రద్దు.. రద్దు అయిన నోట్ల స్థానంలో వచ్చిన కొత్త నోట్లు సృష్టించిన సంచలనం అంతాఇంతా కాదు. తర్వాతి కాలంలో కొత్త నోట్ల విడుదలకు సంబంధించి కొన్ని మోడళ్లు తెర మీదకు వచ్చాయి. అయినప్పటికీ అవేమీ వాస్తవ రూపం దాల్చలేదు. ఇదిలా ఉంటే.. తాజాగా అందుతున్న సమాచారం ప్రకారం ఆర్ బీఐ త్వరలో కొత్త నోటును విడుదల చేయనున్నట్లు చెబుతున్నారు. ఆర్ బీఐ విడుదల చేసే నోటు విలువ ఎంత ఉంటుందన్న విషయానికి వస్తే.. అది రూపాయి నోటుగా చెబుతున్నారు. గతంలో ఉన్న రూపాయి నోటుకు భిన్నమైన రంగుల్లో తాజా రూపాయి నోటు ఉంటుందని చెబుతున్నారు. పెద్ద నోట్ల రద్దు తర్వాత విడుదల చేసిన కొత్త నోట్లలో మూడో నోటుగా రూపాయిని చెబుతున్నారు. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం కొత్త రూపాయి నోటు గులాబీ.. ఆకుపచ్చ రంగు థీమ్ తో కొత్త ఫీచర్లతో రూపాయి నోటు రానున్న తెలుస్తోంది. మరి.. కొత్త రూపాయి నోటు విడుదల మీద అధికారిక ప్రకటన ఎప్పుడు విడుదలవుతుందో?*

## విమర్శించడమే పనిగా పెట్టుకున్న విపక్షాలు : కేంద్రమంత్రి వెంకయ్యానాయుడు

హైదరాబాద్, : ప్రతి విషయాన్ని తప్పుబట్టమే ప్రతిపక్షాలు పనిగా పెట్టుకున్నాయని కేంద్రమంత్రి వెంకయ్యానాయుడు విమర్శించారు. మోదీ సర్కారు దేశ ప్రతిష్టను విదేశాల్లో పెంచిందని అన్నారు. గత వారం రోజులుగా జరుగుతున్న సర్వేల్లో మోదీకే ఆదరణ ఉందని తేలిందన్నారు. కేరళలో కాంగ్రెస్ తీరు వారి విధానాలకు అద్దం పడుతోందన్నారు. కశ్మీర్, మావోయిస్టు సమస్యలు వారసత్వంగా వచ్చినవేనని వ్యాఖ్యానించారు. 50 ఏళ్లలో చేయలేని పనిని మూడేళ్లలో చేయలేదని ప్రశ్నించడం సరికాదన్నారు. అక్షయ్‌కుమార్, సైనా నెహ్వాల్‌కు మావోయిస్టుల బెదిరింపు హాస్యాస్పదంగా ఉందన్నారు.

## జూన్ 1 నుంచి రోడ్లు తవ్విన వారిపై క్రిమినల్ కేసులు

హైదరాబాద్,: హైదరాబాద్‌లోని రోడ్లను జూన్ 1వ తేదీ నుంచి ఎక్కడబడితే అక్కడ తవ్విన వారిపై క్రిమినల్ కేసులు పెడతామని జిహెచ్‌ఎంసి కమిషనర్ జనార్ధన్‌రెడ్డి హెచ్చరించారు. ఇకపై రోడ్ల తవ్వకాలకు అనుమతులు ఇచ్చేది లేదని తేల్చి చెప్పారు. ఉద్దేశపూర్వకంగాను, పొరపాటునో రోడ్లపై గుంతలు తవ్వితే తీవ్ర పరిణామాలు ఎదుర్కొవాల్సి ఉంటుందని మంగళవారం ఆయన మీడియాకు వెల్లడించారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ వాసులకు, హైదరాబాద్‌లో పనులు చేపట్టే కాంట్రాక్టు సంస్థలకు ఆయన ఈ హెచ్చరిక చేశారు. ఇప్పటికే పలు ప్రాంతాల్లో తవ్వకాలు జరిపిన రోడ్లను జూన్ 10వ తేదీలోగా పునరుద్దరించాలని ఆయన జలమండలిని ఆదేశించారు. జలమండలి ఆధ్వర్యంలో ఇప్పటివరకు 1164 కిలోమీటర్ల మేర రోడ్ల తవ్వాకాలు జరిగాయని, 864 కిలోమీటర్ల మేర రోడ్ల పునరుద్దరణ పనులు జరిగాయని ఆయన తెలిపారు. జూన్ 10లోగా వంద శాతం రోడ్లను పునరుద్దరించాలని జలమండలి ఇంజనీర్లకు జనార్ధన్‌రెడ్డి సూచించారు. రానున్న వర్షాకాలని దృష్టిలో ఉంచుకొని రోడ్ల మరమ్మతు పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

# దర్శకరత్న దాసరి కన్నుమూత



*తెలుగు సినీ పరిశ్రమ మరో దిగ్గజాన్ని కోల్పోయింది. ప్రముఖ దర్శకుడు నిర్మాత నటుడు దాసరి నారాయణరావు (75) కిమ్స్ ఆస్పత్రిలో చికిత్సపొందుతూ కన్నుమూశారు. జనవరిలో జరిగిన శస్త్రచికిత్స అనంతరం ఇన్ఫెక్షన్ సోకడంతో తీవ్ర అస్వస్థతకు లోనైన దాసరి 4 రోజుల క్రితం మరోసారి కిమ్స్ ఆస్పత్రిలో చేరారు. హైబీపీతో బాధపడుతున్న దాసరికి వైద్యులు చికిత్స కొనసాగిస్తుండగా..దాసరి కన్నుమూశారు. డా. దాసరి నారాయణరావు రచయిత దర్శకుడు నిర్మాతగా తెలుగు సినీ పరిశ్రమకు ఎంతో సేవ చేశారు. అనంతరం రాజకీయాల్లో సైతం తన సేవలను కొనసాగించారు. కేంద్రమంత్రిగా పనిచేశారు. అత్యధిక చిత్రాలకు దర్శకత్వం వహించి గిన్నిస్ రికార్డు కెక్కారు. దాదాపు 150 చిత్రాలకు దర్శకత్వం వహించాడు. 53 సినిమాలు స్వయంగా నిర్మించాడు. ఈయన 250 పైగా చిత్రాలలో సంభాషణ రచయితగా లేదా గీతరచయితగా పనిచేశాడు. తెలుగు తమిళం మరియు కన్నడ భాషా చిత్రాలలో నటించి తన నటనకుగాను ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉత్తమ నటునిగా బహుమతి కూడా పొందాడు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లులో 1947 మే 4న దాసరి జన్మించాడు. బీ.ఏ డిగ్రీలో దాసరి పట్టభద్రుడు. కాలేజీ రోజుల్లోనే దాసరి అనేక నాటకపోటీలలో కూడా పాల్గొనేవాడు. చాలా తక్కువ కాలంలోనే ప్రతిభ గల రంగ స్థల నటుడి గా నాటక రచయితగా చిత్ర దర్శకుడిగా గుర్తింపును తెచ్చుకున్నారు. ఎంతో మంది కొత్త కళాకారులను తెలుగు సినీ పరిశ్రమకు పరిచయం చేశారు. దాసరి చేతుల మీదుగా పరిశ్రమలో అడుగు పెట్టినవారు చాలా మంది స్టార్లుగా ఎదిగారు. దాసరికి అభిమానులు కూడా ఎక్కువే. 18000 కు పైగా అభిమానసంఘులు ఉండేవి. దాసరి మొదటి తాతామనవడు(1972). స్వర్గం నరకం మేఘసందేశం మామగారు సినిమాలు దాసరికి మంచి పేరు తెచ్చాయి. విజయశాంతితో తీసిన ఒసేయ్ రాములమ్మ అప్పట్లో ఓక ఊపు ఊపింది. దాసరి సినిమాలు స్త్రీ ప్రధాన పాత్రలతో తీసేవారు. సమాజంలోని పలు సమస్యలపై సందేశాత్మక చిత్రాలకు దాసరి దర్శకత్వం వహించి నర్మించారు. దాసరి తీసిన బొబ్బిలి సర్దార్ పాపరాయుడు సినిమాలు ఓ ప్రభంజనం సృష్టించాయి. ఎన్టీఆర్ రాజకీయ ప్రవేశానికి ఈ సినిమాలు ఎంతోగానో ఉపయోగపడ్డాయి. మామగారు – సూరిగాడు సినిమాలు ఆయన నటనా ప్రతిభకు నిదర్శనం. తాతామనవడు చిత్రంతో దర్శకుడిగా మారిన దాసరి తొలిచిత్రంతోనే సంచలనం సృష్టించారు. ఎన్టీఆర్ సినీ రాజకీయ జీవితాన్ని మలుపు తిప్పిన ఎన్నో చిత్రాలకు దాసరి దర్శకత్వం వహించారు. మామగారు – సూరిగాడు – అమ్మ రాజీనామా – ఒసేయ్ రాములమ్మ – మేస్త్రీ – ఎర్రబస్సు లాంటి చిత్రాల్లో నటించారు. మజ్ను – అమ్మరాజీనామా – సూరిగాడు – ఓసేయ్ రాములమ్మ – ఓరేయ్ రిక్షా – బలిపీఠం – మనుషులంతా ఒక్కటే – తూర్పువడమర – చిల్లరకొట్టు చిట్టెమ్మ – కటకటాల రుద్రయ్య – గోరింటాకు – శివరంజని – నీడ – రంగూన్ రౌడీ – సర్దార్ పాపారాయుడు – ప్రేమాభిషేకం – శ్రీవారి ముచ్చట్లు – బొబ్బిలిపులి – మేఘ సందేశం – తాండ్రపాపారాయుడు హిట్ చిత్రాలకు దర్శకత్వం వహించారు. దర్శకుడిగా దాసరి చివరిగా ఎర్రబస్సు సినిమాలో నటించారు.*

## భోరుమన్న టాలీవుడ్..షాక్ లో ప్రముఖులు

తెలుగు చిత్రపరిశ్రమకు కోలుకోలేని షాక్ తగిలింది. దర్శకరత్న దాసరి మరణం టాలీవుడ్ నిరౌంతపోయేలా చేసింది. ఆయన మరణవార్తను చిత్రపరిశ్రమ జీరి?ంచుకోలేకపోయింది. కొద్ది నెలల క్రితం కిమ్స్ లో చికిత్స సమయంలో ఆయన ఆరోగ్యంపై పలు సందేహాలు వ్యక్తమైనా.. ఆయన కోలుకున్న నేపథ్యంలో.. తాజాగా ఆసుపత్రి చేరినప్పుడు కూడా స్వల్ప అనారోగ్యం అనుకున్నారే కానీ.. ఇలా జరుగుతుందని అనుకోలేదని పలువురు వాపోతున్నారు. దాసరి మరణం.. తెలుగు రాష్ట్రాలకు చెందిన పలువురు ప్రముఖులు తీవ్ర దిగార్రేత్రికి గురయ్యేలా చేసింది. ఆయన మృతికి తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబు నాయుడు.. కేసీఆర్ లు తమ తీవ్ర సంతాపాన్ని ప్రకటించారు. కేంద్రమంత్రులు వెంకయ్యానాయుడు.. సుజనా చౌదరి.. ఏపీ రాష్ట్ర మంత్రులు నారా లోకేశ్.. శిద్దా రాఘవరావు.. తెలంగాణ రాష్ట్ర మంత్రులు కడియం శ్రీహరి.. జగదీశ్ రెడ్డి.. ఎంపీ డి శ్రీనివాసరావు తదితరులు ఆయనకు సంతాపాన్ని తెలిపిన వారిలో ఉన్నారు.సినీ రంగంలో ఎంతో మందిని ప్రోత్సహించి.. మరెంతో మందికి లైఫ్ ఇచ్చిన దాసరి ఇక లేరన్న వార్తను జీరి?ంచుకోలేకపోతున్నారు. తెలుగు చలనచిత్ర పరిశ్రమను మద్రాసు నుంచి హైదరాబాద్కు తీసుకురావటంలో దాసరి కృషి మర్చిపోలేనిదిగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పేర్కొన్నారు. దాసరి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.తనకంటూ ఒక విశిష్టతను.. ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న వ్యక్తి దాసరి అంటూ ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. తెలుగు చలనచిత్ర పరిశ్రమకు ఎనలేని సేవలు అందించారని.. ఎన్టీఆర్ తో పలు సినిమాలు చేసిన విషయాన్ని చంద్రబాబు గుర్తు చేసుకున్నారు. దాసరి.. ఆయన సతీమణి దివంగత పద్మ తనను ఓ కుటుంబ సభ్యుడిగా తనను చూసే వారన్నారు.

## బలమైన శక్తిగా ఎదుగుతున్న బిజెపి : చింతల

పెద్దపల్లి, : పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జన్మ శతాబ్ది ఉత్సవాలలో భాగంగా పెద్దపల్లి జిల్లా బొజనపేట్ గ్రామంలోని బూత్ నంబర్ 70, 71లో ఖైరతాబాద్ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి డోర్ టూ డోర్ ప్రచారం నిర్వహించారు. ఇదే గ్రామంలో 2010 జనవరి 3వ తేదీన తెలంగాణ ఉద్యమంలో చనిపోయిన గడ్డం రమణారెడ్డి తండ్రి గడ్డం రాజారెడ్డి కుటుంబాన్ని కలిశారు. ఈ సందర్భంగా చింతల మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు బడుగు బలహీన వర్గాలు, ముఖ్యంగా రైతులకు, కులవృత్తులపై ఆధారపడి జీవించే వారికి అందాలన్న ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 15 రోజుల పాటు 8 వేల మంది కార్యకర్తలు 32 వేల పోలింగ్ కేంద్రాల్లో 50 లక్షల మంది కుటుంబాలను కలవనున్నట్లు తెలిపారు. తెలంగాణలో బిజెపి బలమైన శక్తిగా ఎదుగుతుందని, 2019లో తెలంగాణలో అధకారాన్ని చేపడుతామన్నారు.

## 64వ సౌత్ ఫిలిం ఫెయిర్‌కు ఆతిథ్యమివ్వనున్న హైదరాబాద్

హైదరాబాద్,: ప్రతి ఏటా జరిగే దక్షణాది సినిమా ఫెయిర్‌కు ఈ సారి హైదరాబాద్ వేదిక కాబోతుంది. జియో ఫిలిం ఫెయిర్ అవార్డ్‌ల పేరుతో జరిగే 64వ ఎడిషన్ ఫిలిం ఫెయిర్ ఉత్సవాలు హైదరాబాద్‌లోని హెచ్ఐసిసి నోవటెల్లో జూన్ 17వ తేదీన నిర్వహించనున్నారు. ప్రఖ్యాత నటులు కమల్‌హాసన్, రజనీకాంత్, రామ్ చరణ్, రానా దగ్గుబాటి, బాహుబలి ప్రభాస్ వంటి ప్రముఖ నటులు ఈ ఫేర్‌లో పాల్గొంటున్నారు. అంతే కాకుండా దక్షణాది చిత్ర పరిశ్రమకు చెందిన ప్రముఖులు హాజరయ్యే ఈ వేడుకను ప్రముఖ తమిళ నటుడు ధనుష్ ప్రారంభిస్తారని జియో ఫిలిం ఫెయిర్ అవార్డ్స్ ఎడిటర్ జితేష్ పిల్లేయ్ తెలిపారు.










# పగటికలలు కంటున్న చంద్రబాబు:మందకృష్ణమాదిగ



(వి న్యూస్-మచిలీపట్నం):

ఎపిలో అధికారంలో ఉంటాం, తెలంగాణాలో 2019లో అధికారంలోకి వస్తాం అని ఎపి సిఎం చంద్రబాబు పగటి కలలు కంటున్నారని ఎంఆర్‌పిఎస్ అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ ఎద్దేవా చేశారు. ఆయన మంగళవారం స్థానిక ఆర్అండ్ బి గెస్ట్‌హౌస్‌లో జరిగిన విలేక్ల సమావేశంలో మాట్లాడారు.తాను పెద్ద మాదిగగా ఉంటానని ఎస్సీ వర్గీకరణకు మద్దతు ఇస్తానని చంద్రబాబు హామీ ఇవ్వడంతో రాష్ట్ర విభజనకు ముందు చంద్రబాబు తెలంగాణ పాదయాత్ర ఎంఆర్‌పిఎస్ మద్దతు ఇచ్చి ఆయనకు రక్షణగా మాదిగలు నిలిచారన్నారు. కాని రాష్ట్ర విభజన తర్వాత చంద్రబాబు ఎపిలో అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ సంగతి విస్మరించి, మాలలకు పదవులు కట్టబెడుతున్నారని ఆరోపించారు. తాజాగా కాపులను బిసిల్లో చేరుస్తామని వారిని బుజ్జగిస్తున్నారని ఆరోపించారు. కాపులను బిసిల్లో చేర్చాలన్నా, ఎస్సీ వర్గీకరణ చేయాలన్నా కేంద్ర ప్రభుత్వం ద్వారాచేయాల్సిందేనన్నారు. నాలుగు రాష్ట్రాల్లో అగ్రకులాలు బిసిల్లో చేర్చాలని ఆందోళనలు చేస్తున్నా బిజెపి ప్రభుత్వం స్పందించలేదని, కాని ఎస్సీ వర్గీకరణకు బిజెపి అనుకూలంగా ఉందన్నారు. కాని చంద్రబాబు ఎస్సీ వర్గీకరణ గురించి చర్యలు చేపట్టడం లేదన్నారు. పక్క రాష్ట్ర సిఎం హామీ ఇవ్వకపోయినా అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపారని, ఇప్పటికే ఢిల్లీ వెళ్లి ఎస్సీ వర్గీకరణపై పిఎంతో కూడా మాట్లాడారన్నారు. కాని మాదిగలకు హామీ ఇచ్చి వారి మద్దతుతో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు మాత్రం మిన్నకున్నారని ఆయన విమర్శించారు.

జులై7న కురుక్షేత్ర సభ

ఎపిలో మాదిగలు లేరనే ప్రచారాన్ని తిప్పికొట్టి చంద్రబాబుకు కనువిప్పుకలిగించాలనే తలంపుతో జులై7న అమరావతిలో భారీ బహిరంగ సభను నిర్వహించనున్నామన్నారు. దాదాపు 10లక్షల మాదిగలతో బహిరంగసభను నిర్వహించేందుకు ఎపిలోని 13 జిల్లాలో విస్తృతంగా పర్యటిస్తున్నానన్నారు. ఇప్పటికే 33రోజులుగా పర్యటిస్తున్నానన్నారు. మాదిగల ఉనికిని ప్రపంచానికి చాటేలా ఈ బహిరంగ సభ జరుగుతుందన్నారు.

# జూన్ 1 నుంచి పోలీస్ అభ్యర్థుల వెరిఫికేషన్

(విన్యూస్, మచిలీపట్నం) : కృష్ణాజిల్లాలో పోలీసు కానిస్టేబుల్ (సివిల్, ఏఆర్, వార్డెన్) శరీర దారుఢ్య పరీక్ష, ఫిజికల్ ఎఫిషియన్స్ టెస్ట్‌కు హాజరు అయి ప్రొవిజనల్ సెలక్షన్ లిస్టులో ఉన్న అభ్యర్థులకు పరిక్షలు నిర్వహించనున్నట్లు జిల్లా పోలీసు శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. ఆయా తేదిల్లో ఉదయంలో 9 గంటలకు బందరు పోలీస్ గ్రౌండ్‌లో అభ్యర్థులు హాజరు కావలసినదిగా తెలిపారు. జూన్ 1వ తేదిన 1001197 నుండి 1135619(ఎస్‌సిటిపిసి సివిల్), జూన్ 2వ తేదిన 1136592 - 1222097(ఎస్‌సిటిపిసి సివిల్), జూన్ 3వ తేదిన 1223163 - 1317836(ఎస్‌సిటిపిసి సివిల్), జూన్ 5వ తేదిన 1319112-1418505(ఎస్‌సిటిపిసి సివిల్), జూన్ 6వ తేదిన 1418987-1462572(ఎస్‌సిటిపిసి సివిల్), జూన్ 7వ తేదిన 1007986-1225395(ఎస్‌సిటిపిసి ఏఆర్), జూన్ 8వ తేదిన 1227379- 1462705 (ఎస్‌సిటిపిసి ఏఆర్), జూన్ 9వ తేదిన 1028663 - 462438(జైల్ వార్డర్స్) పైన తెలిపిన రిజిస్టర్ నెం మధ్యలో ఉన్న సెలక్ట్ అయిన వారు మాత్రమే ప్రతి అభ్యర్థి 2 సెట్ల సర్టిఫికేట్ జిరాక్స్ కాపీలు అడిస్టేషన్‌తో తీసుకురావాలి. ఒరిజనల్ సర్టిఫికేట్‌ల తీసుకురావాలి., 4 పాస్‌పోర్డ్ సైజ్ కలర్ ఫోటోలు తీసుకోరావాలి అలాగే వెరిఫికేషన్‌కి వచ్చే అభ్యర్థి 2 రోజులు బస చేసే విధంగా రావలసినదిగా పోలీస్ శాఖ అధికారులు తెలిపారు.



# శానిటేషన్ పనులను పరిశీలించిన : కమిషనర్

(విన్యూస్, మచిలీపట్నం) : శానిటేషన్ పనుల పర్యవేక్షణలో భాగంగా మంగళవారం స్ధానిక భాస్కరపురం మెయిన్ రోడ్డులో జరుగుచున్న మెయిన్ డ్రైన్ పూడిక తీయు పనులను మున్సిపల్ కమిషనర్ యం.జస్వంతరావు పరిశీలించారు. పట్టణములో జిల్లా కోర్డు ఏరియా, కొత్ర మసీదు ఏరియా, 42వ వార్డు, గవర్నమెంటు హాస్పటల్ పరిసర ప్రాంతములలో కూడా శానిటేషన్ పనులను పరిశిలించారు. ప్రభుత్వ హాస్పటల్ వద్ద టీస్టాల్ యాజమానులు టీ గ్లాసులు వాడి రోడ్డుపై పడవేయుట గమనించి, టీస్టాల్ యజమానులకు అపరాధ రుసుము విధించి, మరొకసారి ఈ విధంగా జరిగితే అధిక మొత్తములో పెనాల్టీ విధించుటయే గాక, చట్టరీత్యా చర్యలు తీసుకొనబడునని హెచ్చరించారు. ఈ పర్యవేక్షణలో శానిటరీ ఇన్‌స్పెక్టర్లు టి.భాను వరప్రసాద్, పి.రఘు, శానిటేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి విశేష పూజలు

(విన్యూస్, మచిలీపట్నం) : బందరు మండలం మేకావానిపాలెంలో వేంచేసియున్న శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవాస్ధానంలో కృత్తికా నక్షత్రం సందర్భంగా స్వామివారి విగ్రహాలకు విశేష అలంకరం చేసి స్వామి వారి ఉత్సవ విగ్రహాలకు పాలు, తేనే, చెరుకురసం, పంచదార ద్రవ్యాలతో అభిషేకాలు చేసారు.

# విద్యార్ధినీ ఆత్మహత్య



(విన్యూస్, మచిలీపట్నం) : 7వ తరగతిలో మార్కులు తగ్గివ వచ్చాయని తల్లి మందలించడంతో విద్యార్ధిని ఆత్యహత్యకు పాల్పుపడిన ఘటన మంగళవారం జరిగింది. ఈ ఘటన వివరాలు ఇలా ఉన్నాయి. స్ధానిక ఒక ప్రైవేటు పాఠశాలలో 7వ తరగతి చదివన విద్యార్ధిని (13)ని తక్కువ మార్కులు వచ్చాయని ఆమె తల్లి గాయత్రి మందలించడంతో ఆ విద్యార్ధిని చీరతో ఊరివేసుకుంది. ఇంటి ప్రక్కన వారు చూసి తల్లి దండ్రులకు చెప్పడంతో ఆ తల్లి వచ్చి ఆ బాలికను హుటాహుటిన ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. డాక్టర్లు పరిశీలించి ఆ బాలిక మృతిచెందిందని ప్రకటించారు. పోలీసు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# జూన్6 ధర్నాను విజయవంతం చేయాలి...:జెఎసి

(విన్యూస్-మచిలీపట్నం):
ఉద్యోగుల డిమాండ్ల పరిష్కారం కోసం ఏపిజెఏసి ఇచ్చిన పిలుపుమేరకు జూన్6న చేపట్టనున్న ధర్నాను విజయవంతం చేయాలని పట్టణ జెఏసి నిర్ణయం తీసుకుంది. మంగళవారం స్ధానిక ఎన్జీఓహెూంలో జెఏసి ఛైర్మన్ ఉల్లి కృష్ణ అధ్యక్షత పట్టణ జెఏసి ప్రతినిధుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కాంట్రిబ్యూటరీ పెన్షన్ పథకాన్ని రద్దు చేయాలని, కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజేషన్ చేయాలని, ఔట్‌సోర్సింగ్ విధానం రద్దు చేయాలని, మచిలీపట్నం, చిత్తూరు, శ్రీకాకుళం జిల్లా కేంద్రాలకు 20శాతం హెచ్‌ఆర్ఎ జిఓ విడుదల చేయాలని, పది నెలల పిఆర్‌సి ఆరియర్స్ చెల్లించాలని తదితర 11 డిమాండ్ల సాధనకు చేపట్టనున్నజూన్6 ధర్నాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కన్వినర్ దారపు శ్రీనివాస్, వైద్యవిధానపరిషత్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా ఆసుపత్రి ప్రధాన కార్యదర్శి భట్రాజు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీ ఆర్ జన్మదిన వేడుకలు

*విజయవాడ : ఆనాటి సీనియర్ ఎన్ టీ ఆర్ నుండి ఇప్పటి జూనియర్ ఎన్ టీ ఆర్ వరకు నందమూరి నటనను ఇష్టపడని వారు ఉండరు అనటంలో ఎటువంటి అతిశయుక్తి లేదు అని మరోసారి నీరూపించారు ఎన్ టీ ఆర్ ఫ్యాన్స్. ఆదివారం సీనియర్ ఎన్ టీ రామారావు జయంతిని పురస్కరించుకుని గాంధీనగర్ కపర్తి థియేటర్ వద్ద గాంధీనగర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ సర్కిల్ ఆధ్వర్యంలో ఎన్టీ ఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. పలు సేవా కార్యక్రమాలు నిర్వహించి తమ అభిమానం చాటారు. ముఖ్య అతిధులుగా విచ్చేసిన ఫిలిం డిస్ట్రిబ్యూషన్ సెక్రటరీ ముప్పాడ వెంకటేశ్వరరావు కేక్ కట్ చేసారు. నిర్మాత మిక్కిలినేని సుధాకర్ చేతులమీదుగా వికలాంగులకు 2 సాయికిళ్లు పంపిణీ చేసారు. కార్యక్రమంలో సీనియర్, జూనియర్ ఎన్టీఆర్ల అభిమాని ఓ వీ సుబ్బారావు మాట్లాడుతూ గతంలో కూడా పలు స్వచ్చంద కార్యక్రమాలు చేశామని ముందు ముందు చేస్తూనే ఉంటామని సీనియర్, జూనియర్ ఎన్టీఆర్ల అభిమానులు గా ఇది తమవంతు బాధ్యత అని ధీమా వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో గాంధీనగర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ సర్కిల్ కావూరు క ృష?, అన్నారావు, షేక్ బాబ్జీ, మున్నా గణేష్, తదితరులు పాల్గొన్నారు.*

# మెడికల్ షాపులు బంద్ సక్సెస్

కర్నూలు,: ఆన్‌లైన్‌లో మందులు అమ్మకాలు జరపాలన్న కేంద్రం ఇచ్చిన ఈ పోర్టల్ ఉత్తర్వులకు నిరసనగా జిల్లావ్యాప్తంగా మెడికల్ షాపు యజమానులు మంగళవారం తమ షాపులను మూసివేశారు. దీనితో దీర్ఘకాలిక రోగులకు సకాలంలో మందులు అందకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. నంద్యాల, ఆదోనితో పాటు కర్నూలు కేంద్రంలోని అన్ని మెడికల్ షాపులు స్వచ్ఛందంగా బంద్ పాటించాయి. కాస్మోటిక్ యాక్ట్ 940, 945 వ్యతిరేకంగా నాణ్యత లేని మందులు మార్కెట్‌లోకి వచ్చే అవకాశం ఉందని షాపుల యజమానులు ఆందోళన చెందుతున్నారు. జిల్లా డ్రగ్స్ డీలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం 6 గంటల నుంచి తమతమ షాపులను మూసివేశారు.

# యువకుడు ఆత్మహత్య

కర్నూలు, : ప్రేమించిన అమ్మాయిని పెళ్లిచేసుకునేందుకు తల్లిదండ్రులు అంగీకరించకపోవడంతో ఆ యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంగళవారం వెలుగు చూసింది. బోయి బాబు కుమారుడు నాగేంద్రకుమార్ (20) మెడికల్ షాపులో పనిచేస్తున్నాడు. తరచూ మెడికల్ షాపుకు వచ్చే అమ్మాయితో ప్రేమలో పడ్డాడు. ఈ విషయం నాగేంద్రకుమార్ తల్లిదండ్రులకు చెపడంతో వారు అంగీకరించలేదు. దీనితో మనస్తాపానికి గురైన నాగేంద్రకుమార్ తల్లిదండ్రులు ఇంట్లో లేని సమయంలో గదిలోని ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. కేసు దర్యాప్తులో ఉంది.

# ఉద్యోగుల విభజనకు జ్యుడిషియల్ కమిటిని నియమించాలి

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రం ఏర్పడి మూడు సంవత్సరాలు కావస్తున్న ఉద్యోగుల విభజన విషయంలో ఇంకా అనిచ్చితి కొనసాగుతుందని తెలంగాణ ఉద్యోగుల సంఘం ఆందోళన వ్యక్తం చేసింది. ఇందుకు గాను ప్రభుత్వం వెంటనే జ్యుడిషియల్ అధికారాలు కలిగిన ఒక కమిటిని నియమించాలని డిమాండ్ చేసింది. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం, రాష్ట్రంలో ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై సంఘం రాష్ట్ర కార్యవర్గం సమావేశమై చర్చించి పలు తీర్మానాలు ఏకగ్రీవంగా ఆమోదించింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు పద్మాచారి, ప్రధాన కార్యదర్శి విజయమోహన్ మాట్లాడుతూ ఉద్యోగుల బదిలీలు వెంటనే చేపట్టాలని, పదవి విరమణ వయస్సు 58 నుండి 60కి పెంచాలని కోరారు. ఉద్యోగులకు పిఆర్సీ బకాయిలు చెల్లించేందుకు ప్రభుత్వం అంగీకరించినందుకు వారు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. నూతన పిఆర్సీ కమిషన్ వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఏపీలో పని చేస్తున్న తెలంగాణ ఉద్యోగులను వెంటనే వెనకకు రప్పించాలని, ఏపీ ట్రిబ్యునల్‌లో పనిచేస్తున్న తెలంగాణ ఉద్యోగులను తాత్కాలికంగా హైకోర్టులో సర్దుబాటు చేయాలని, ఉద్యోగుల ఆదాయ పన్ను పరిమితిని 2.5లక్షల నుండి 5 లక్షలకు పెంచాలని, అందుకు కేంద్రప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కోరుతూ తీర్మానించినట్లు తెలిపారు. అలాగే ప్రభుత్వ శాఖల్లో వివిధ సంస్థల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని, టైం స్కేలే, ఎన్ఎంఆర్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని కోరారు.నీ సమావేశంలో సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ సత్యంగౌడ్, సహాయ అధ్యక్షుడు సురేష్, ఉపాధ్యక్షులు దుర్గా ప్రసాద్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా హానుమాన్ జయంతి వేడుకలు

(విన్యూస్, మచిలీపట్నం) : స్దానిక చిలకలపూడిలో వేంచేసియున్న శ్రీ అభయాంజనేయస్వామి వారి దేవాలయంలో జరుగుచున్న శ్రీ హానుమాత్ జయంతి మహెూత్సవాలలో భాగంగా మంగళవారం స్వామివారికి విశేష అలంకారము, అభిషేకాలు నిర్వహించారు. వెంట్రప్రగడ షణ్ముఖ ప్రసాద్ ఆధ్వర్యంలో భక్తులచే హానుమాన్ ఛాలిస్సా పారాయణం 108 సార్లు చేశారు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో పాల్గొని తీర్ధా ప్రసాద్‌లు స్వీకరించారు. ఈ ఉత్సవాలలో భాగంగా ఈ రోజు వాస్తుహెూమం, మహామృత్యజయహెూమం జరుగుతాయని ఆలయకమిటి వారు తెలిపారు.




# కలెక్టరేట్ ఎదుట ధర్నా

(విన్యూస్, మచిలీపట్నం) : ఆన్‌లైన్‌లో మందుల విక్రయాలను నిలుపుదల చేయాలని కోరుతూ మచిలీపట్నం మెడికల్ షాపు ఆసోసియేషన్ ప్రతినిధులు కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. మంగళవారం ఉదయం కలెక్టరేట్ ఎదుట జరిగిన ఈ ధర్నా కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతి నిధులు మాట్లాడుతూ ఆన్‌లైన్‌లో మందుల విక్రయాలపై గత కొన్ని నెలలుగా మందుల దుకాణాల యాజమాన్యాలు చేస్తున్న పోరాటం ఫలించలేదని, ప్రభుత్వానికి ఎన్ని విధాలుగా విజ్ఞప్తి చేసినప్పటికి స్పందన లేకపోవడంతో ఎన్నడూ లేని విధంగా మొదటి సారి మందుల దుకాణాలను బంద్ చేయడం జరిగిందన్నారు.

కెమిస్టలు, డ్రగ్గిస్టలు తాము చేసే మందుల విక్రయాలకు సంబంధించి కొనుగోలు, అమ్మకాల రిజిస్టర్లను అమలు చేస్తారని, ఆన్‌లైన్ అమ్మకాలను ఆ అవకాశం ఉండదన్నారు. దీంతోపాటు స్టోరేజ్ కండిషన్, పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇస్తామని, మందులు కొనుగోలు చేసిన వారికి ఆ మందులు ఎలా వాడాలో, ఏమోతాదులో వాడాలో తెలియజేయడంతో పాటు కౌన్సిలింగ్ కూడా ఉచితంగా ఇస్తామని తెలిపారు. ఈ సేవలు ఆన్‌లైన్ అమ్మకాలకు ఉండవన్నారు. ఆన్‌లైన్ ద్వారా మందులను రప్పించుకున్న వినియోగదారులలో వాటి మోతాదు మేరకు వినియోగించడంపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందంటున్నారు. ఆన్‌లైన్‌లో మందులు రప్పించుకున్నవారికి ఆమందులను విచ్చలవిడిగా వాడితే వచ్చే ప్రమాదానికి ఎవరు బాధ్యత వహిస్తారని మెడికల్ షాపు నిర్వహకులు ప్రశ్నించారు. ఈధర్నా కార్యక్రమంలో పట్టణ మెడికల్ షాపుల సంఘ అధ్యక్షులు ఉదయగిరి సురేష్, ప్రతినిధులు మాదిరెడ్డి అంజిబాబు, శ్రీకాంత్, పోలిశెట్టి ప్రసాద్, మామిడి మురళీ కృష్ణా తదితరులు పాల్గొన్నారు.



# మూతపడిన హెూటల్స్

(విన్యూస్, మచిలీపట్నం) : రాబోయే జిఎస్‌టి చట్టంలో హెూటల్ రంగంలో 5 శాతముగా ఉన్న పన్నును ఒక్కసారిగా మన కేంద్ర ప్రభుత్వం వారు 18 శాతం నిర్ణయిం 26 శాతంగా పెంచి వినియోగదారులపై పెనుభారం మోపినందున దక్షిణ భారతదేశం ఆరు రాష్ట్రాల అసోసియేషన్స్ పిలుపు మేరకు మంగళవారం నిర్వహించిన బంద్ జయప్రదంమయ్యింది. మచిలీపట్నం హెూటల్స్, మెస్‌లు, క్యాంటీన్‌లు, లాడ్జీలు, బేకరిల మూతపడ్డాయి. సంఘ ప్రతినిధులు తహిశీల్దార్ నారదమునికి వినతి పత్రం అందచేశారు. జిఎస్‌టి చట్టం ప్రకారం 50 లక్షలు వార్షిక టర్నోవర్ దాటిన హెూటల్స్‌కి 18 శాతం టాక్స్‌గా నిర్ణయించడం జరిగిందన్నారు. గతంలో కోటి 80 లక్షల వార్షికటర్నోవర్ 5 శాతం ట్యాక్స్‌మాత్రమే ఉండేదని, దాన్ని కొనసాగించాని 6 రాష్ట్రాల అసోసియేషన్, మంత్రి నరేంద్రమోది, కేంద్ర ఆర్ధిక మంత్రి అరుణ్ జైట్లే వినతిపత్రం ఇవ్వడం జరిగిందన్నారు. ఈ నెల 3వ తేదిన జరిగే చివరి జిఎస్‌టి నిర్ధారణ కమిటి సమావేశములో హెూటల్ రంగంపై వినియోగదారుడుపై పడే ఈ అదనపు పన్నుభారాన్ని కేంద్రం పరిశీలించాలని ఈ బంద్‌కు పిలుపునివ్వడం జరిగిందన్నారు. జిఎస్‌టి విధానం అమలు చేయడం వలన ప్రధానంగా వినియోగదారుడుపైనే భారం పడుతుంద ప్రభుత్వ దీనిని ఆదాయ వనురుగా భావించకూడదని, ఈ విధానం వలన ప్రయోజనాలుకన్నా సమస్యలు అధికం. ఈ సమావేశంలో వేమూరి వెంకటరమేష్, వైస్‌ప్రెసిడెంట్ బషిర్ అహ్మద్, బండి రామకృష్ణ, పి.శివ శంకరరావు, సి. హెచ్ రాజేశ్వరరావు, ఎస్ఎస్‌గ్రాండ్ సుబ్బారావు, వనజమెస్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలలో కొనసాగుతున్న భక్తుల రద్దీ

తిరుమల,: తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం భక్తులు తిరుమల కొండకు భక్తుల రద్దీ కొనసాగుతోంది. దీంతో వీరికి సర్వదర్శనం కోసం భక్తులు 31 కంపార్ట్‌మెంట్లు నిండి సుమారు కిలో మీటర్ మేర క్యూలైన్ భక్తులతో వెలుపలికి విస్తరించింది. దీంతో సర్వదర్శనానికి 12 గంటల సమయం పడుతోంది. 50 సుదర్శనం, 300 ఆన్‌లైన్ భక్తులకు 3 గంటల సమయంలో దర్శనం లభిస్తోంది. అలిపి నుండి తిరుమల కొండకు వచ్చే కాలిబాట దివ్వదర్శనం టోకెన్లు కలిగిన భక్తులకు 10 గంటల సమయం పడుతోంది. సోమవారం వేకువజామున 5 గంటల నుండి మంగళవారం వేకువజామున 5 గంటల వరకు 96,113 మంది భక్తులు శ్రీవారిని దర్శించుకున్నారు. కేంద్రీయ విచారణ కార్యాలయం, టీబీసీ, కౌస్తవం ఎంబీసీ 34, పద్మావతి అతిథి గృహం, సన్నిదానం, గదుల కోసం భక్తులు 2 గంటలకుపైగా వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. కల్యాణకట్ట, నిత్యాన్నప్రసాద సముదాయం వద్ద భక్తుల రద్దీ కనపడింది. భక్తులు తమ తలనీలాలను సుమారు 48,197 మంది భక్తులు సమర్పించుకుని స్వామివారిని దర్శించుకున్నారు.

# రెండ ఘాట్‌రోడ్డు జారీపడ్డ బండరాళ్లు

### ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం

తిరుమల,: తిరుపతి నుండి తిరుమలకు వెళ్లే రెండవ ఘాట్ రోడ్డు 9వ కిలో మీటర్ వద్ద మంగళవారం ఉదయం 11.30 గంటల సమయంలో కొండపై నుంచి జారీ పడ్డ బండరాళ్లతో అర్ధగంటపాటు బస్సులకు రాకపోలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. తిరుమలలో విస్తున్న గాలులలో కొండపై నుండి బండరాళ్లు జారీ పడినట్లు టీటీడీ అధికారులు తెలిపారు. దీంతో టీటీడీ ఇంజనీరింగ్ విభాగం అధికారులు సంఘటన స్థలానికి చేరుకుని జేసీబీ సహాయంతో బండరాళ్లను తొలగించి వాహనాల రాకపోకలకు అంతరాయం కలగకుండా భక్తులను తిరుమలకు వెళ్లే విధంగా చర్యలు చేపట్టారు. తిరుమలకు వచ్చే భక్తులకు పెను ప్రమాదం తప్పినట్లు టీటీడీ ఉన్నతాధికారులు తెలిపారు.

# జీఎస్టీపై అవగాహన పెంచుకోవాలి

శ్రీకాకుళంః కేంద్ర ప్రభుత్వం కొత్తగా అమలులోకి తీసుకువస్తున్న జీఎస్టీ చట్టంపై పూర్తిస్థాయిలో అవగాహన పెంచుకోవాలని వాణిజ్యపన్నుల శాఖ సీనియర్, జూనియర్ సహాయకులకు ఆ శాఖ విజయనగరం డివిజన్ డిప్యూటీ కమిషనర్ ఎన్.శ్రీనివాసరావు ఆదేశించారు. శ్రీకాకుళం నగరంలోని స్థానిక ఎన్జీవో హోంలో వాణిజ్య పన్నులశాఖ సిబ్బందికి చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్న శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇన్‌పుట్ టాక్స్ యేఏ వస్తువులపై ఎటువంటి డీలర్లకు ఇవ్వాలనే అంశంపై అవగాహన కల్పించారు. శ్రీకాకుళం సీటీవో జి.రాణీమోహన్ మాట్లాడుతూ ఐటీ రిటర్నులు, చెల్లింపులు, నిర్వహణ తదితర అంశాలపై వివరించారు. నరసన్నపేట సీటీవో ఆర్.అనుసూయ జీఎస్టీ రిజిస్ట్రేషన్‌పై అవగాహన కల్పించారు. ఈ అవగాహన సదస్సులో ఏసీటీవో ఇ.వి.సత్యనారాయణ, నరసన్నపేట డీసీటీవో కె.వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.


## V స్మార్ట్ యాడ్స్

**కావలెను**
మచిలీపట్నం నవరంగ్ ఆటోకన్సల్టెన్సీలో పనిచేసేందుకు కంప్యూటర్ నాలెడ్జ్ గల వారు వెంటనే కావలెను. అక్కౌంట్స్ పరిజ్ఞానం గల వారికి ప్రాధాన్యత ఉంటుంది.
వివరాలకు :
నవరంగ్ ఆటో కన్సల్టెన్సీ బెల్ కంపెనీ ఎదురుగా, మచిలీపట్నం

**TOLET**
మచిలీపట్నం, జిల్లా కోర్టు సెంటర్, సాయి బాబాగుడి ఎదురు రోడ్డు, ఖాష్యంమ్మాల్ దగ్గర తూర్పు ఫేస్ రోడ్డు కలిగి సుమారు 600 SFT విస్తీర్ణం కలిగిన మూడు అంతస్తుల కమర్షియల్ బిల్డింగ్ పార్కింగ్, లిఫ్ట్ సౌకర్యంతో అద్దెకు కలదు.
9347576464
9247820490

**రీ సేల్...ప్లాట్స్**
మచిలీపట్నం జ్యూయలరీపార్కు ఎదురురోడ్డులో ఉన్న 100అడుగుల బైపాస్‌రోడ్‌కి అనుకుని ఉన్న 150 ప్లాట్స్ గల మెగా వెంచర్‌లో రీ సేల్‌కు ప్లాట్ అమ్మకంనకు కలదు. 200చ॥గ॥ల ప్లాట్ చ॥గ॥ 5,000/-లకే
సంప్రదించండి:
మారత్తునాగశ్రీనివాసు
9246732573

**అమ్మబడును**
మచిలీపట్నం నర్కిల్‌పేట డో.నెం:28/534-2లో సుమారు 135 రేకులషెడ్డు ఇంటిభాగం (తూర్పు భాగం) అమ్మబడును. విజయవాడ కొండపల్లి ఏరియాలో అభినందన వెంచర్ ప్లాట్లు 135చ॥గ॥ 200చ॥గ॥ అమ్మబడును. మధ్యవర్తులు లేరు. వివరాలకు : 8374144649

**వి స్మార్ట్ యాడ్స్**
కేవలం రూ.100/-లకే స్మార్ట్ యాడ్..
సంప్రదించండి
9848667347

**TOLET**
మచిలీపట్నం దిమ్మలసెంటర్ సమీపంలో డిక్కొల్లు వీరాస్వామి వీధిలో కిచెన్, మార్బుల్ తదితర పూర్తి సౌకర్యాలతో సింగిల్ బెడ్ రూమ్ ఇళ్లు అద్దెకు ఇవ్వబడును. కావల్సిన వారు
సంప్ర:
9866244236
9908037217

**TOLET**
మచిలీపట్నం మెయిన్‌రోడ్‌లో ఫస్ట్‌ఫ్లోర్ మొత్తం అద్దెకు ఇవ్వబడును. ప్రభుత్వ కార్యాలయాలు, బ్యాంకులకు ప్రాధాన్యత ఇవ్వబడును. గ్రౌండ్ ఫ్లోర్‌లో రెండు షాపులు విడిగా అద్దెకు ఇవ్వబడును.
సంప్రదించండి:
మినర్వా ప్రెస్ మరియు శ్రీ మయూరి బుక్‌స్టాల్
సెల్:9291801110
7702743695
08672-220218

**బిల్డింగ్ అమ్మబడును**
మచిలీపట్నం రామానాయుడుపేట సెంటర్లో మూడు అంతస్తుల బిల్డింగ్ అమ్మకంనకు కలదు. ఆసక్తి గల వారు సంప్రదించండి:
9393922344

**తక్కువధరకే ప్రకటనలు**
ఇల్లు/స్థలం అమ్మలన్నా, కొనాలన్నా, అద్దెకు ఇవ్వాలన్నా, ఉద్యోగం కావాలన్నా, ఉద్యోగులు కావాలన్నా తక్కువ ధరతో విన్యూస్‌లో ప్రకటన ఇచ్చి నిశ్చింతంగా ఉండండి. మరిన్ని వివరాలకు సంప్ర: 9848667347


### 10 నాణేలు చెల్లవంటూ పుకార్లు

హైదరాబాద్: పది రూపాయల నాణెలు చెల్లవనే వదంతులు వ్యాప్తి చెందడంతో హైదరాబాద్‌తోపాటు పరిసర ప్రాంతాల్లోని దుకాణాదారులు రూ. 10 నాణేలు తీసుకునేందుకు నిరాకరిస్తున్నారు.

# ఇళ్ల నిర్మాణానికి పీఎఫ్ నిధులుభవిష్యనిధి సహాయ కమిషనర్ సుధాకర్

శ్రీకాకుళం,ః భవిష్యనిధి(పిఎఫ్) చందాదారులకు సొంత గృహాలు నిర్మించే లక్ష్యంతో కొత్తగా ప్రవేశపెట్టిన గృహనిర్మాణ పథకంలో భాగంగా ఖాతాదారులు ఇళ్ల కొనుగోలు, నిర్మాణాల కోసం వారిఖాతాలో నిల్వ ఉన్న మొత్తం నుంచి 90 శాతం మేర ముందస్తుగా భవిష్యనిధి సంస్థ చెల్లించనుందని సంస్థ సహాయ కమిషనర్ బి.సుధాకర్ అన్నారు. శ్రీకాకుళం నగరంలోని స్థానిక జిల్లా భవిష్యనిధి కార్యాలయంలో జిల్లాలోని పరిశ్రమలు, సంస్థలు, కార్మిక సంఘాల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గృహనిర్మాణ పథకంలో 90 శాతం అడ్వాన్సు పొందేందుకు పది మంది భవిష్యనిధి చందాదారులు ఒక సంఘంగా ఏర్పడాలని అన్నారు. ఈ సంఘం సభ్యులకు బ్యాంకు ద్వారా మంజూరు చేసే రుణం తిరిగి చెల్లించడానికి నెలవారీ వాయిదాలను వారి భవిష్యనిధి ఖాతా నుంచి చెల్లిస్తామన్నారు. భవిష్యనిధిలో మూడేళ్ల పాటు ఖాతాదారులుగా ఉన్న వారు ఈ పథకానికి అర్హులని చెప్పారు. ఈ విషయమై తమ పరిధిలో ఉన్న కార్మికులకు తెలియజేసి వారు సద్వినియోగం చేసుకునేలా చూడాలని కోరారు. ఉద్యోగ విరమణ పొందిన చందాదారులకు వారికి చెల్లించాల్సిన క్లెయిమ్‌లు వారు ఉద్యోగ విరమణ పొందిన నెలలోనే పరిష్కరిస్తామని, విరమణ తేదీ నాటికే వారికి అందాల్సిన సొమ్ము(బెనిఫిట్) అందుతుందన్నారు. అందుకోసం వారు పనిచేసే యాజమాన్యాలు చందాదారుల వాటాను అదే నెలలో 6వ తేదీ నాటికి జమ చేయాలన్నారు. క్లెయిం ఫారాలు సంబంధిత పి.ఎఫ్. కార్యాలయానికి అందించాలన్నారు. యుఏఎన్ నెంబరుతో ఆధార్ కొద్ది రోజుల్లో అనుసంధానం అవుతుందని చెప్పారు. ఇటీవల ప్రవేశపెట్టిన ఆమ్నెస్టీ పథకాన్ని వచ్చే నెల 30వ తేదీ వరకు పొడిగించినట్లు చెప్పారు. 2009 ఏప్రిల్ 1 నుంచి గత ఏడాది డిసెంబరు 31లోగా ఈ పథకంలో చేరని ఖాతాదారులను చేర్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఈపీఎఫ్ ఇన్‌స్పెక్టర్ ఎం.కృష్ణతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

# డ్రైవర్ అరెస్టు

శ్రీకాకుళం, ః లావేరు మండలం బెజ్జిపురం గ్రామం వద్ద రోడ్డు ప్రమాదానికి కారకుడైన లారీ డ్రైవర్ విజయనగరం వాసి కె.ఉమామహేశ్వరరావును పోలీసులు అరెస్టు చేసి జిల్లా కేంద్రమైన శ్రీకాకుళం నగరంలోని కోర్టుకు తరలించారు. ఈ విషయాన్ని లావేరు స్టేషన్ ఎస్ఐ వై.రామకృష్ణ తెలిపారు. ఈ నెల 20వ తేదీన జరిగిన రోడ్డు ప్రమాదంలో విశ్రాంత ఉపాధ్యాయుడు మృతి చెందిన విషయం తెలిసిందే. ప్రమాదం జరిగిన స్థలం నుంచి రెండు కిలోమీటర్ల దూరం వెళ్లి డ్రైవర్ పరారు అవడంతో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కె.రామకృష్ణ కేసు నమోదు చేసి అరెస్టు చేశారు. ఎస్ఐ, సిబ్బంది సహకరించారు.

### రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

శ్రీకాకుళం,ః జిల్లాలోని లావేరు మండల పరిధిలో గల అదపాక ఉప విద్యుత్తు కేంద్రం సమీపంలో ద్విచక్ర వాహనంపై వెళ్తూ అదుపు తప్పి పడిపోయిన ద్విచక్ర వాహనదారుడు బాడిత మురళీకృష్ణ (40) మృతి చెందాడు. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. ఇదే మండలంలోని గురుగుబిల్లి గ్రామానికి చెందిన మురళీకృష్ణ పొందూరు వైపు వెళ్తుండగా ద్విచక్ర వాహనం అదుపుతప్పి కింద పడి తీవ్రంగా డాయపడ్డాడు. వెంటనే అతడిని 108 అత్యవసర సర్వీసుల వాహనంలో శ్రీకాకుళం నగరంలోని రిమ్స్ ఆసుపత్రికి తరలించారు. అయినప్పటికీ ప్రయోజనం లేక అతడు చికిత్స పొందుతూ మృతి చెందాడు. అతనికి భార్యతో పాటు ఒక కుమార్తె, కుమారుడు ఉన్నారు. మురళీకృష్ణ మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఎస్.ఐ. రామారావు శవపంచనామా నిర్వహించి కేసు నమోదు చేశారు.


**నూతన రాజధాని అమరావతిలో**
**అందుబాటు ధరలో డబుల్ బెడ్‌రూమ్ ఫ్లాట్‌లు**

గుంటూరు జిల్లా అమరావతి మండలం మల్లాది గ్రామంలో అవుటర్ రింగ్ రోడ్డుకి 1కిలోమీటర్ దూరం. నూతన రాజధాని అమరావతికి 8 కిలోమీటర్ల దూరం సీడ్ క్యాపిటల్ (ముఖ్యనగరం) 15 కి॥మీ దూరంలో గౌతం టవర్స్ అండ్ సిద్దార్థ టవర్స్ డబుల్ బెడ్‌రూమ్ ఫ్లాట్లు నిర్మాణము జరుగుచున్నది. 871 చ॥అ॥లు 19 లక్షలు, 976చ॥అ॥లు 21 లక్షలు, 1216 చ॥ అ॥లు 25లక్షలు. ఇన్‌స్టాల్‌మెంట్ సదుపాయం కలదు.
డబుల్ బెడ్ రూం 42 ఈఎమ్ఐ బుకింగ్ 1 లక్ష , ఎగ్రిమెంట్ 4 లక్షలు , నెలకి 25000, 6 నెలలకి ఒక్కసారి 2 లక్షలు కట్టుకోవాలి.
19 లక్షల బెడ్‌రూం ఫ్లాటుకి నెలకి 15వేలు, 6 నెలలకి ఒక్కసారి 1 లక్ష 75వేలు కట్టాలి. రాజధాని నుండి హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్ హైవేకు అత్యంత సమీపంలో ఎన్.హెచ్ 9 నుండి కృష్ణానది వంతెనకు 1కి॥మీ దూరంలో కలదు. రాబోయే 5 సంవత్సరాలలో 25 లక్షల ఫ్లాట్లు 50 లక్షల నుండి పైగా పెరుగుతుంది. ఈ మంచి అవకాశాన్ని ఇన్వెస్టర్లు , రాజధానిలో సొంత ఇల్లు కావాలి అనుకొనే కస్టమర్లు సద్వినియోగపరచుకోండి. మచిలీపట్నం పోతేపల్లి శ్రీనగర్ కాలనీలో 42 ఇండిపెండెంట్ హౌస్‌లు 16లక్షల రూపాయలతో స్టార్ట్ చేసిన హౌస్‌లు రీసేల్ 30, 35లక్షలు అమ్ముకున్న వారు కలరు. సిఆర్‌డిఏ అప్రూవ్డ్ లేఅవుట్‌లతో, అన్ని పర్మిషన్‌లతో నిర్మాణం జరుగుచున్నవి.

సంప్రదించండి: కళ్యాణి టౌన్ షిప్ ప్రైవేట్‌లిమిటెడ్.కంపెనీ, సీనియర్ జనరల్ మేనేజర్, పెయ్యాల మధు (జాన్‌సన్),

**TOLET**
మచిలీపట్నం వరానుపేట సెంటర్లో 120 ఎస్ఎఫ్‌టి గల పార్కింగ్ సౌకర్యం తో షాపు అద్దెకు కలదు. ఎటిఎంలకు,ఆఫీసులకు కావల్సిన వారు
సంప్ర:
9849511611

**TOLET**
మచిలీపట్నం మార్కెట్ యార్డు పక్కన తూర్పు ఫేసింగ్‌లో రెండు షాపులు అద్దెకు కలవు.
సంప్ర:
9441279831

**అడ్రస్ మార్పు**
మచిలీపట్నం రాజుగారిసెంటర్‌లోని హేమశ్రీ అరుణాచలేశ్వర ఆటోమొబైల్స్‌ను విజయకృష్ణ బార్ అండ్ రెస్టారెంట్(పీకాక్) ఎదురుగా గల షాపులోకి మార్చడమైనది. కస్టమర్ దేవుళ్లు గమనించ ప్రార్థన.
ఇట్లు
హేమశ్రీ అరుణాచలేశ్వర ఆటోమొబైల్స్
ప్రొ॥ అల్లాడ బాలసూర్యశేఖర్
సెల్:
9949758329
7386073999


# కేంద్ర ప్రభుత్వ విధానాలకు నిరసనగా బంద్

### జిఎస్‌టికి వ్యతిరేకంగా హెూటల్స్ మూసివేత
### ఆన్‌లైన్ ద్వారా మందుల అమ్మకాలపై మెడికల్ షాపుల నిరసన
### 'తూర్పు'న హెూటల్స్, మెడికల్ షాపులు మూసివేత

కాకినాడ–: రాబోయే జిఎస్‌టి చట్టంలో హెూటల్ రంగంలో ప్రస్తుతం 5శాతంగా ఉన్న పనులను ఒక్కసారిగా కేంద్ర ప్రభుత్వం 18శాతంగా నిర్ణయించినందుకు నిరసనగా ఆంధ్రప్రదేశ్‌తో పాటు తెలంగాణా, తమిళనాడు, కర్ణాటక, కేరళ, పాండిచ్చేరిల్లో బంద్ నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం జూన్ 1వ తేదీ నుండి అమలు చేయనున్న జిఎస్‌టి పన్ను విధానాన్ని వ్యతిరేకిస్తూ దేశ వ్యాప్తంగా హెూటల్ యాజమాన్యాలు, ఆన్‌లైన్‌లో మందుల అమ్మకాలను తక్షణమే విరమించాలని డిమాండ్ చేస్తూ నిర్వహిస్తున్న బంద్‌లో భాగంగా తూర్పుగోదావరిజిల్లాలో హెూటల్స్, మెడికల్ షాపులను స్వచ్ఛంధంగా మూసివేసారు. ఆన్‌లైన్ ద్వారా మందుల అమ్మకాలు, జిఎస్‌టి ద్వారా విధించిన అధిక పన్నులను వ్యతిరేకిస్తూ హెూటల్స్, రెస్టారెంట్లు మంగళవారం బంద్ నిర్వహించాయి. అదేవిధంగా ఆన్‌లైన్‌లో మందుల విక్రయాలను అరికట్టాలని గత కొంత కాలంగా మెడికల్ షాపులు, హెూల్‌సేల్ వ్యాపారస్తులు తమ నిరసన గళాన్ని విప్పారు. అయిన ప్రభుత్వం దిగి రాకపోడంతో మంగళవారం మెడికల్ షాపులు కూడా బంద్‌ను పాటించాలని నిర్ణయించారు. జిల్లా కేంద్రమైన కాకినాడతోపాటు అమలాపురం, రాజమండ్రి, రామచంద్రపురం, మండపేట పట్టణాలతో పాటు డివిజన్ స్థాయి నుండి క్షేత్రస్థాయి వరకు మెడికల్ షాపుల యాజమాన్యాలు బంద్‌కు తమ పూర్తి మద్దత్తు తెలియజేసారు. అయితే వినియోగదారులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా కాకినాడలో 5 మెడికల్ షాపులు, రాజమహేంద్రవరంలో 4 మెడికల్ షాపులు, అమలాపురంలో 4 మెడికల్ షాపులను తెరిచి ఉంచేందుకు జిల్లా డ్రగ్ ట్రేడ్ అసోసియేషన్ అంగీకారం తెలిపింది. మెడికల్ షాపుల బంద్‌కు ఏపి మెడికల్, సేల్స్ రిప్రజంటేటివ్స్ యూనియన్‌తో పాటు ప్రజా సంఘాలు మద్దత్తు తెలిపాయి. మెడికల్ షాపులు నిర్వహిస్తున్న ఈ బంద్‌కు ప్రభుత్వ పరంగా ఉన్న జనరిక్ మెడికల్ షాపులు తెరిచి ఉంచారు. ఆన్‌లైన్‌లో మందుల అమ్మకాలకు సంబంధించిన విధానాలను నిరసిస్తూ జిల్లా డ్రగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న సుమారు 4వేల మెడికల్ షాపులు బంద్‌లో పాల్గొన్నాయి. ఆన్‌లైన్ ద్వారా మందులను విక్రయిస్తే నాసిరకమైన మందులు సరఫరా ప్రమాదం ఉందని జిల్లా డ్రగ్ అసోసియేషన్ పేర్కొంది. అదేవిధంగా జిఎస్‌టిలో హెూటళ్లపై విధించిన అధిక పన్ను నేపధ్యంలో హెూటల్ పరిశ్రమ మరింత ఇబ్బందులకు గురయ్యే ప్రమాదం ఉందని జిల్లా హెూటల్స్ అసోసియేషన్ పేర్కొంది. పెరిగిన పన్ను భారాన్ని వినియోగదారులపైనే మోపాల్సి ఉంటుంది. ఇటీవల కాలంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పర్యాటకరంగాన్ని మరింత ప్రోత్సహించే దిశగా ప్రణాళికలు వేస్తుండగా తాజాగా కేంద్ర ప్రభుత్వం హెూటల్ పరిశ్రమపై విధించిన జిఎస్‌టి పన్ను విధానం ఆ ప్రయత్నాలకు గండి కొట్టే అవకాశం ఉంది.

జిఎస్‌టి పన్ను విధానాన్ని విరమించుకోవాలి

### చార్మినార్ వర్మ డిమాండ్

హెూటల్ పరిశ్రమపై కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న నూతన జిఎస్‌టి విధానం సక్రమంగా లేదని ఏపి హెూటల్స్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్, కాకినాడ హెూటల్స్ అసోసియేషన్ కోశాధికారి వి.వెంకటవిశ్వనాధవర్మ(చార్మినార్ వర్మ) పేర్కొన్నారు. గతంలో 1.80 కోట్ల టర్నోవర్ వరకు 5శాతం ఉన్న పన్ను ప్రస్తుత జిఎస్‌టి విధానంలో 50 లక్షల టర్నోవర్‌కే 5శాతంగా కేంద్ర ప్రభుత్వం జిఎస్‌టి పన్ను విధానంలో నిర్ణయించిందన్నారు. ఆ తర్వాత 18 శాతం పన్నును అమలు చేయడం ద్వారా హెూటల్ పరిశ్రమ తీవ్ర ఒడిదుడుకులకు లోనయ్యే ప్రమాదం ఉందన్నారు. తూర్పుగోదావరి జిల్లాలో ముఖ్యంగా కాకినాడ పరిసర ప్రాంతాలు ఇటీవల కాలంలో పర్యాటక రంగంను గణనీయమైన అభివృద్ధిని సాధిస్తున్న దృష్ట్యా ఈ పన్ను విధానంతో ఇబ్బంది ఎదుర్కొనే ప్రమాదం ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే హెూటల్ పరిశ్రమపై విధించిన పన్నును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేసారు.

# ఫార్మసీ చట్టం సెక్షన్ 42ను పకడ్బందీగా అమలు చేయాలి

### ఆన్‌లైన్ ఫార్మసీ చట్టాలు సక్రమంగా లేవు
### ఫార్మసీ కౌన్సిల్ మాజీ అధ్యక్షుడు విజయ్ అన్నపురెడ్డి

కాకినాడ ఫార్మసీ యాక్టు సెక్షన్ 42ను పకడ్బందీగా అమలు చేయాలని ఫార్మసీ కౌన్సిల్ మాజీ అధ్యక్షుడు, మెంబర్ విజయభాస్కరరెడ్డిఅన్నపురెడ్డి డిమాండ్ చేసారు. ఈ సెక్షన్ పకడ్బందీగా అమలు చేసినప్పుడే మందుల అమ్మకాలను సక్రమంగా నియంత్రించవచ్చని పేర్కొన్నారు. ఈ సెక్షన్ ప్రకారం మందుల షాపులలో కేవలం ఫార్మాసిస్టులో మందుల అమ్మకాలు జరపాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆన్‌లైన్ ఫార్మసీపై త్వరలో పాలసీని నిర్ణయించబోతున్న దృష్ట్యా మందుల దుకాణాల యాజమాన్యాలు ఈ ప్రక్రియను వ్యతిరేకిస్తున్నాయన్నారు. ఈ విధానం అమలైతే వారి మనుగడకే ప్రమాదం ఏర్పడే అవకాశం ఉందనే అభిప్రాయంలో వారున్నారు. వాస్తవానికి ఆన్‌లైన్ ఫార్మసీ విధానం అమెరికాలో కూడా లేదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 40వేల మెడికల్ షాపులు ఉండగా ప్రతీ మెడికల్ షాపులోను ఒక ఫార్మాసిస్టు ఉండాలనే నిబంధన ఉండడంతో 40వేల మంది ఫార్మాసిస్టులు ఉన్నారనేది కాగితాలకే పరిమితం అయ్యిందన్నారు. వాస్తవానికి 70శాతం మందుల షాపుల్లో ఫార్మాసిస్టులే లేరని కేవలం ఔషధనియంత్రణ శాఖ నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లే ఇటువంటి పరిస్థితి తలెత్తుతుందన్నారు. ప్రతీ మెడికల్ షాపుపైన ఫోరం–35పై ఔషధ నియంత్రణ శాఖ నివేదిక సమర్పించాల్సిన నేపధ్యంలో కొన్నేళ్లుగా ఈ ప్రక్రియ నిలిచిపోయిందన్నారు. డ్రగ్, కాస్మోటిక్ యాక్టు 1940లో రోల్ 65 నుండి 72వరకు ఉన్న నిబంధనల మేరకు ఫార్మాసిస్టులు కూడా కొన్ని మందులు అమ్మేందుకు లైసెన్సులు పొందాలని అన్నారు. ఆన్‌లైన్ ఫార్మసీలో లైసెన్స్‌ల బెడద ఉండదని ఒక ప్రాంతంలోని ఫార్మాసిస్టులతో ఒక గ్రూపుగా ఏర్పడి ఎవరైనా ఆన్‌లైన్ ద్వారా మందులు అమ్మవచ్చన్నారు. అయితే ఆన్‌లైన్ ద్వారా వచ్చే మందుల సరఫరాను ఆయా ప్రాంతాల్లోని ఫార్మాసిస్టులే చేసిన వారు ఎటువంటి బిల్లులు ఇవ్వడం గానీ, గ్యారంటీ గానీ ఇవ్వరన్నారు. స్థానిక మందుల షాపుల్లో మందులు కొనుగోలు చేస్తే మందుల వాడకం, ఆహార మెళకువలు తదితర అంశాలపై రోగులకు ఫార్మాసిస్టులు సలహాలు, సూచనలు ఇస్తారని అయితే ఆన్‌లైన్ ఫార్మసీలో ఇటువంటి ప్రక్రియకు తావులేదన్నారు. ఆన్‌లైన్ ఫార్మసీ విధానాన్ని ట్రేడ్ వర్గాలే వ్యతిరేకిస్తున్నాయన్నారు. ఔషధ నియంత్రణ శాఖ నిర్లక్ష్యాన్ని వీడి పకడ్బందీగా విధులు నిర్వహిస్తే ఆన్‌లైన్ ఫార్మసీ అవసరమే ఉండదన్నారు. ప్రతీ మందుల దుకాణం ఫార్మాసిస్టు ఆధ్వర్యంలోనే నిర్వహించాలనే నిబంధనపై సంబంధిత శాఖ పూర్తిగా దృష్టి కేంద్రీకరిస్తేనే వినియోగదారులకు పూర్తి స్థాయి న్యాయం జరుగుతుందనే అభిప్రాయాన్ని ఫార్మసీ కౌన్సిల్ మాజీ అధ్యక్షులు విజయ్ అన్నపురెడ్డి స్పష్టం చేసారు.


**పత్రికా ప్రకటన**

మచిలీపట్నం మండలం మరియు టౌన్ బుట్టాయిపేట కాపురస్తులు శ్రీ బొర్రా కేశవ కృష్ణమూర్తి గారి తల్లి అయిన శ్రీమతి బొర్రా సుశీల ది.27.02.2012న బుట్టాయిపేట ఇంటి నెం. 26/359 నందు మరణించినారని, సదరు మరణమును సంబందిత జనన మరణ రిజిస్ట్రార్ వద్ద నమోదు చేసుకొనుటకు గాను ఉత్తర్వులు మంజూరు చేయుటకు అర్జీ దాఖలు చేసినారు. సదరు మరణ తేదీ నమోదు చేయు విషయములో ఎవరికైనా అభ్యంతరములు ఉన్న యెడల, మీ యొక్క అభ్యంతరములను లిఖిత పూర్వకముగా తహశీల్దార్, మచిలీపట్నం వారికి ఈ నోటీసు ప్రచురించిన తేదీ నుంచి ఏడు (7) రోజులలోగా దాఖలు చేయవలసినదిగా తెలియపరచడమైనది. నిర్ణీత గడువులో అభ్యంతరములు ఏమియు రాని యెడల పైన తెలిపిన వ్యక్తి యొక్క మరణ నమోదునకు అందుబాటులో ఉన్న రికార్డుల ప్రకారము తదుపరి చర్యలు తీసుకొనబడునని తెలియపర్చడమైనది.

ఇట్లు,
బి.నారదముని,
తహశీల్దార్, మచిలిపట్టణం


### శ్రీవారి హుండీ ఆదాయం రూ. 2.54 కోట్లు

తిరుమల, : తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామివారిని సోమవారం వేకువజాము నుండి రాత్రివరకు భక్తులు శ్రీవారిని దర్శించుకుని సమర్పించిన కానులను ఆలయంలోని పరకమణిలో లెక్కింపులు నిర్వహించారు. దీంతో శ్రీవారి హుండీలో భక్తులు సమర్పించిన కానుకలు లెక్కింపులు నిర్వహించగా ఈ మేరకు రూ. 2.54 కోట్లు వచ్చినట్లు టీటీడీ అధికారులు తెలిపారు.

